www.asthram.com

# సామాన్యుడి అస్త్రం


తెలుగు దినపత్రిక

ఆదివారం
31 ఆగస్టు 2025

సంగారెడ్డి సంచిక : 4 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో అదిరే ఆఫర్లు.. ఈ ఫోన్లపై సూపర్ డిస్కౌంట్స్

ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ సేల్‌లో శామ్‌సంగ్, యాపిల్, రియల్ మీ వంటి మొదలైన బ్రాండ్‌ల నుండి ఫోన్‌లను అతి తక్కువ ధరలకే కొనుగోలు చేయవచ్చు. అలాగే ఈసారి ఐఫోన్ 16 పై భారీ డిస్కౌంట్ ఉండనుంది. ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ అతిపెద్ద పండుగ సీజన్ సేల్ అయిన బిగ్ బిలియన్ డేస్‌ను త్వరలో ప్రారంభించనుంది. ఈ సేల్ గురించి కంపెనీ అధికారికంగా ప్రకటించింది. గతంలో మాదిరేగానే ఈసారి కూడా స్మార్ట్‌ఫోన్‌లు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై భారీ తగ్గింపులు లభించనున్నాయి. ముఖ్యంగా శామ్‌సంగ్, ఆపిల్, మోటరోలా, రియల్‌మీ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ఉత్పత్తులపై కళ్లుచెదిరే ఆఫర్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు.



## శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరు

- ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి
- "ప్రపంచం వేగంగా మారుతోంది
- అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి
- మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉంది
- మోదీ చైనా పర్యటన వేళ రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు

# అసెంబ్లీ ఒక్కరోజే

- వర్షాకాల సమావేశాలు నేటితో ముగించాలని నిర్ణయం
- బీఏసీ సమావేశంలో ప్రతిపాదించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆదివారం సభ ముందుకు 'కాళేశ్వరం'పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు.. చర్చ
- ఆ తర్వాత స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేతకు సంబంధించిన బిల్లులు
- ప్రజా సమస్యలపై 15 రోజుల పాటు చర్చించాలని బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ప్రతిపాదన



హైదరాబాద్

రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు రెండోరోజు ఆదివారంతోనే ముగించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. పలు జిల్లాల్లో వర్ష బీభత్సం, గణేశ్ నిమజ్జనం తదితరాల నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే కొద్ది విరామం తర్వాత మళ్లీ సమావేశాలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు శనివారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) భేటీలో ప్రభుత్వం ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ, ఎంఐఎం పార్టీలు కూడా కనీసం 15 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని కోరినట్లు తెలిసింది. ఆ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించక పోవడంతో భేటీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ పూర్తి నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు సమర్పిస్తారు. దీనిపై చర్చ అనంతరం పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులపై కూడా సభలో చర్చిస్తారు. స్థానిక సంస్థలతో పాటు మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లకు సంబంధించి ఉన్న గరిష్ట పరిమితిని - మిగతా3లో



## సురవరం సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం

- సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారు.
- తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడు
- రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు

హైదరాబాద్

పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయ్యారు. "మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి - మిగతా3లో



## ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు

- అమెరికా యూదు కమిటీ
- రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు
- భారత్, అమెరికా మధ్య బంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని
- రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల పుతిన్‌కు ఇండియా నిధులు ఇచ్చినట్లు అవుతోంది

## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్



- మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది
- ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే.
- రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది.

## జపాన్‌తో భారత్ భారీ ఒప్పందాలు

- రాబోయే పదేళ్లలో భారత్‌లోకి ఏఖజ 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి
- ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం





## సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం.. ప్రభుత్వానికి కాదు

- పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు
- చర్చల్లో పాల్గొనాలని తమ నాయకులపై ఆ పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవాలి
- అంతరాయాలకు పాల్పడితే చివరకు అది పార్లమెంటు సభ్యులకే నష్టం కలిగిస్తుంది
- అంతరాయం కలిగించాలంటూ నేతలు ఇచ్చే ఆదేశాలను అడ్డుకోవాలి

# రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేత



- సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు..
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
- వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం
- రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పెట్టీ ఆమోదిస్తాం
- గోశాలల పాలసీ విధి విధానాలపై చర్చించాం
- ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ
- అసెంబ్లీ బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టబోతున్నాం

హైదరాబాద్


తెలంగాణ కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గోశాల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. జీవో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్న పొంగులేటి.. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేసినట్లు చెప్పారు. రిజర్వేషన్ల బిల్లులను గతంలో ఆర్డినెన్స్ ద్వారా గవర్నర్‌కు పంపామని.. ఆదివారం అసెంబ్లీలో బిల్లులు పెట్టి ఆమోదిస్తామని - మిగతా3లో

## మీ కపట నాటకాలు ఆపండి..



- మంత్రి తుమ్మల ధ్వజం
- యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా?
- రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ?

## ఎజెండా కూడా చెప్పడం లేదు



- ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు.
- వరదల మీద మాట్లాడుదాం అంటే.. బురద రాజకీయాలు మాట్లాడుకుందాం అంటున్నారు
- వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం
- రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుంది
- గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు

# నేడు యాదవ చారిటబుల్ ట్రస్ట్ పెద్దపల్లి ఎన్నిక ప్రక్రియ పూర్తి

**సామాన్యుని అస్త్రం పెద్దపల్లి :** ఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ నందలి యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్, పెద్దపల్లి రిజిస్ట్రేషన్ నం. 1330/2016 కు సంబంధించిన కార్యవర్గ ఎన్నికను తేది 08.08.2025 జరిపి, ఎన్నికను నిర్వహించి ప్రక్రియను పూర్తిచేసిన పిదప, కార్యవర్గ సభ్యుల/ట్రస్టీల ఎన్నికను పూర్తి చేయడం జరిగిందనీ, ఎన్నికలలో 34 మంది సభ్యులకు గాను 31 మంది సభ్యులు ప్రత్యక్షంగా కార్యవర్గ ఎన్నికలో పాల్గొన్నారని, నేడు ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్ మరియు సహాయ ఎన్నికల అధికారి పడాల సత్యనారాయణ గార్లు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్ష బక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం గార్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారని, ఎన్నికైన కమిటీ తమ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించుకోవడం జరిగిందనీ. వీరితో పాటు గౌరవ ట్రస్టీలుగా గంట రాములు, సంధనవేని రాజేందర్, పెగడ రమేష్, ధారబోయిన నరసింహం, బత్తిని లక్ష్మయ్య, మేకల కొమురయ్య, సల్వాల సుమలత, తాత రాజు యాదవ్ మల్లెత్తుల నాగరాజు గార్లను ఎంపిక చేసుకున్నట్టు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి ఈరోజు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మా అందరి ఎన్నికలకు సహకరించిన యాదవ సంఘం పెద్దలు మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, తొట్ల తిరుపతి యాదవ్, యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎన్నికల్లో పాల్గొని ఎన్నికను ఏకగ్రీవం చేసిన ట్రస్ట్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎన్నికైన కమిటీ సభ్యులకు గౌరవ అధ్యక్షులు కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పత్రిక ముఖంగా తెలిపారు. నేటి రోజున అధికారికంగా ప్రకటన జారీ చేసినందున నూతనంగా ఎన్నికైన యాదవ




చారిటబుల్ ట్రస్ట్ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్.

# రాష్ట్రవ్యాప్తంగా యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు

**హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి**

**యూరియా కొరతపై రైతుల ఆందోళన**




**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** తాజాగా తెలంగాణలో యూరియా ఎరువు లభ్యత లోపం కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలు సాగు దశలో ఉండగా, అవసరమైన యూరియా అందక రైతులు నిలవలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు యూరియా కోసం రాత్రివేళే అగ్రికల్చర్ సెంటర్ల వద్ద బరులు, చెప్పులు పెట్టి లైన్లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది గతంలో చూసిన దృశ్యం ఇప్పుడు మళ్లీ కనిపిస్తుండటం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**బీఆర్ఎస్ నేతల ఆందోళన**

ఈ సమస్యపై బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) నాయకులు ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యంగా, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వీరు అసెంబ్లీ నుంచి అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీస్ వరకూ ర్యాలీ నిర్వహించి, అనంతరం తెలంగాణ సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు.

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినూత్న నిరసన**

ఈ ఆందోళనలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , సచివాలయ గేట్లపైకి ఎక్కి నినాదాలు చేశారు. ఇది ప్రజలు, మీడియా దృష్టిని ఆకర్షించింది. రైతుల తరఫున ఆయన పాడిన నినాదాలు సమస్య తీవ్రతను తెలియజేశాయి.

**పోలీసుల అరెస్టులు**

ఈ నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, బీఆర్ఎస్ నాయకులు చెప్పిన విధంగా ఇది ప్రజాస్వామ్య విరుద్ధంగా అభివర్ణించబడింది.

పాత పాలనతో పోలిక కేసీఆర్ హయాంలో సమస్యలేని వ్యవసాయ రంగం బీఆర్ఎస్ నాయకుడు గత కేసీఆర్ పాలనలో ఎప్పుడూ యూరియా కొరత రాలేదని, రైతులకు ఎరువులు సమయానికి, సరైన ధరలకు లభించాయని అన్నారు. వారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తగిన ప్రాధాన్యం ఇవ్వట్లేదని, కమిషన్ల మీదే ఎక్కువ శ్రద్ధ పెట్టారని తీవ్ర విమర్శలు చేశారు.

**రైతుల సమస్యలపై రాజకీయ విమర్శలు**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు ఇలా ఆరోపణలు చేశారు: రైతులు పంటల నష్టానికి గురవుతున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తారు.

**హెచ్చరిక యూరియా అందకపోతే మరిన్ని ఆందోళనలు**

బీఆర్ఎస్ శాసనసభ్యులు హెచ్చరించారు, యూరియా తక్షణమే అందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ పరిస్థితి చూస్తుంటే, తెలంగాణలో వ్యవసాయ రంగ సమస్యలు రాజకీయ ద్రిష్టికోణంలో కూడా పెద్ద ముద్దుగా మారినట్టు తెలుస్తోంది. రైతులకు అవసరమైన ఎరువులు తక్షణమే అందించకపోతే, రైతుల ఆగ్రహం రాజకీయాలకు తలకిందులయ్యే ప్రమాదం ఉంది. అన్నారు

# హుజురాబాద్ నియోజకవర్గం రైతులు మరియు రాష్ట్రవ్యాప్తంగా యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్తున్నారు..

**హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి**

**యూరియా కొరతపై రైతుల ఆందోళన.**




**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** తాజాగా తెలంగాణలో యూరియా ఎరువు లభ్యత లోపం కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలు సాగు దశలో ఉండగా, అవసరమైన యూరియా అందక రైతులు నిలవలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు యూరియా కోసం రాత్రివేళే అగ్రికల్చర్ సెంటర్ల వద్ద బరులు తీరుతూ , చెప్పులు పెట్టి లైన్లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది గతంలో చూసిన దృశ్యం ఇప్పుడు మళ్లీ కనిపిస్తుండటం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్ నేతల ఆందోళన ఈ సమస్యపై బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) నాయకులు ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యంగా, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ నుంచి అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీస్ వరకూ ర్యాలీ నిర్వహించి, అనంతరం తెలంగాణ సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినూత్న నిరసన.ఈ ఆందోళనలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , సచివాలయ గేట్లపైకి ఎక్కి నినాదాలు చేశారు. ఇది ప్రజలు, మీడియా దృష్టిని ఆకర్షించింది. రైతుల తరఫున ఆయన పాడిన నినాదాలు సమస్య తీవ్రతను తెలియజేశాయి.పోలీసుల అరెస్టులు! ఈ నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, బీఆర్ఎస్ నాయకులు చెప్పిన విధంగా ఇది ప్రజాస్వామ్య విరుద్ధంగా అభివర్ణించబడింది. పాత పాలనతో పోలిక కేసీఆర్ హయాంలో సమస్యలేని వ్యవసాయ రంగం బీఆర్ఎస్ నాయకులు గత కేసీఆర్ పాలనలో ఎప్పుడూ యూరియా కొరత రాలేదని, రైతులకు ఎరువులు సమయానికి, సరైన ధరలకు లభించాయని అన్నారు.వారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తగిన ప్రాధాన్యం ఇవ్వట్లేదని, కమిషన్ల మీదే ఎక్కువ శ్రద్ధ పెట్టారని తీవ్ర విమర్శలు చేశారు. రైతుల సమస్యలపై రాజకీయ విమర్శలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు ఇలా ఆరోపణలు చేశారు: రైతులు పంటల నష్టానికి గురవుతున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తారు. హెచ్చరిక యూరియా అందకపోతే మరిన్ని ఆందోళనలు బీఆర్ఎస్ శాసనసభ్యులు హెచ్చరించారు, యూరియా తక్షణమే అందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ పరిస్థితి చూస్తుంటే, తెలంగాణలో వ్యవసాయ రంగ సమస్యలు రాజకీయ ద్రిష్టికోణంలో కూడా పెద్ద ముద్దుగా మారినట్టు తెలుస్తోంది. రైతులకు అవసరమైన ఎరువులు తక్షణమే అందించకపోతే, రైతుల ఆగ్రహం రాజకీయాలకు తలకిందులయ్యే ప్రమాదం ఉంది.

## తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశంతో

**సామాన్యునిఅస్త్రం పెద్దపల్లి :** ఇందిరమ్మ ఇండ్ల ప్రొస్టింగ్ కాపీలను అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్, ధర్మారం 1స్ట్ లిస్ట్ పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు డిటెల్స్ మిస్ మ్యాచ్ కావడం వల్ల ఆగిపోయిన ఇందిరమ్మ ఇల్లు ఈ రోజు ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధర్మారం మండల %వీణా%, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కొత్త నర్సింహులు,పాలకుర్తి రాజేశం,ఓరేం చిరంజీవి,కంపెల్లి రాజేశం,బుట్టి సాగర్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**- చిన్నపిల్లలకు స్వయంగా అన్నం వడ్డించిన సీపీ**



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం కు పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా , మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొని సీపీ స్వయంగా ఎమ్ డీ హ్ వ స్( మంథని డివిజన్ హ్యాండ్ క్యాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ), బాలల సంరక్షణ ఆశ్రమం, గోదావరిఖని, లోని పిల్లలకి భోజనం వడ్డించి వారితో కలిసి అధికారులు భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ , జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, ఎఓ శ్రీనివాస్, వివిధ విభాగాల ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఐలు దామోదర్, శ్రీనివాస్, శేఖర్,మల్లేశం, ఆర్ ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఎ ఆర్ సిబ్బంది, సీపీఓ, వివిధ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఓటర్ల ఎన్నికల ముసాయిదా జాబితా విడుదల చేసిన- ఎంపీడీఓ గుండె బాబు



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని 24 గ్రామాలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు విడుదల చేశారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారి పేర్లు, వివాహమై వేరే ఊరికి వెళ్లిన వారి పేర్లు, ఓటర్ల పేరు సవరణ పలు అంశాలపై ఫిర్యాదులు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లు నుండి నీళ్లను వదిలినందు వలన వర్షాల కారణంగా వరద వస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్స్ ఎత్తి నీళ్లు కిందకు 6.0 లక్షల క్యూసెక్కుల కంటే అధికంగా వదిలే అవకాశం ఉన్నందున పార్వతీ (సుందిల్ల) బ్యారేజ్ అన్ని గేట్స్ ఎత్తి ఉండడం వలన నది పరివాహక ప్రాంతం లోని మల్కాపూర్, సప్తగిరి కాలనీ, రెడ్డి కాలనీ లలో రాత్రి సమయం లో వరద నీరు వచ్చే అవకాశం ఉందని రామగుండం తహసీల్దార్ శ్రీపాద ఈశ్వర్ పేర్కొన్నారు. కావున పైన తెలిపిన ప్రదేశాలలో నివసించు ప్రజలు అప్రమత్తంగా ఉండవలెనని చేపలు పట్టేవారు గాని, పశువులు గాని, గొర్రెలు గాని అలాగే పల్లెకారులు, గొర్రె కాపరులు రైతులు నది పరివాహక ప్రాంతానికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండవలెనని కోరనైనది. ఈ హెచ్చరికలు గోదావరి నదికి వరదలు ఉన్నన్ని రోజులు అనగా అక్టోబర్ చివరి వరకు వర్తిస్తాయని గమ నించగలరూ.

## పీకే ఓసి ఔట్ సోర్సింగ్ పనులలో ఏర్పడిన ఖాళీలలో కేవలం భూ నిర్వాసితులను మాత్రమే పెట్టుకోవాలని ఎండి ఎన్.బలరాం ఆదేశాల అమలు చేయాలి

**పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు ఏరియా పీకే ఓసి ఔట్ సోర్సింగ్ టెండర్ పనులలో ఏర్పడిన ఖాళీలలో కొత్త టెండర్లలో భూ నిర్వాసితులను మాత్రమే పెట్టుకోవాలని ఎండి ఎన్. బలరాం ఆదేశాల అమలు చేయాలని కోరుతూ శనివారం నాడు పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ కి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పనులలో అనగా సివిల్, పర్చేజ్, సెక్యూరిటీ మరియు ఓబి కాంటాక్ట్ పనులలో ఏర్పడే ఖాళీలలో, నూతన టెండర్లలో కేవలం సింగరేణి భూ నిర్వాసితులను మాత్రమే అవకాశం కల్పించాలని గౌరవ సింగరేణి సిఎండి ఎన్. బలరాం (ఐఆర్ఎస్) ఆదేశాలు టెండర్ షరతులలో కూడా ఈ అంశాన్ని నూతనంగా చేర్చారు. అయితే పీకే ఓసిలో కొంతమంది కాంట్రాక్టర్లు యాజమాన్యానికి సమాచారం లేకుండానే గుట్టు చప్పుడు కాకుండా నిర్వాసితులేతరులను మెడికల్ విటిసి చేపిస్తూ గతంలో పని చేశారని మరొకరిని బ్యాక్ డోర్ లో పనిలోకి పెట్టే ప్రయత్నం చేస్తున్నారనీ ఇప్పటికే కొంతమందిని పనుల్లో పెట్టారని ఆయన ఆరోపించారు. పర్చేజ్ టెండర్ల లోని ఆయిల్ బ్యారెల్స్ లిఫ్టింగ్, వాషింగ్ ప్లాంట్, మక్ రిమూవల్, సివిక్, పారిశుద్ధ్యం పనులలో కొత్తవారిని పెట్టారనీ విశ్వసనీయంగా తెలిసిందన్నారు దీనికి సంబంధించి ఏరియా రిప్రజెంటేటివ్ యూనియన్ ఐఎన్టియుసి నాయకులు కూడా పైసలు పెట్టు పని కొట్టు అని ఆరోపిస్తూ పత్రికలకు ప్రకటనలు కూడా చేశారని దయచేసి ఈ విషయంపై మల్లేపల్లి ఓసీలో భూములు కోల్పోబోతున్న నిర్వాసితులకు, కోల్పోయిన వారికి ప్రభావిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# ఒత్తిడి పెంచే వ్యూహం

**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% కోటాపై సర్కారు దృష్టి సెంబ్లీ ముందుకు పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు.. పార్టీల అభిప్రాయం తీసుకోవడం ద్వారా పైచేయి సాధించే వ్యూహం శాసనసభ ద్వారా బిల్లును గవర్నర్‌కు పంపే ప్రణాళిక అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ఆధారంగా 42% రిజర్వేషన్లపై అధికారిక ఉత్తర్వులు? హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ వదులుకోకూడదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో మొత్తం రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన చట్టానికి అసెంబ్లీలో సవరణను ప్రతిపాదించనుంది. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ శనివారం నుంచి ప్రారంభం కానున్న వర్షాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 285 (ఏ)కు సవరణ ప్రతిపాదిస్తూ పెట్టే ఈ బిల్లుపై చర్చించి అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను తీసుకోవడం ద్వారా అటు చట్టబద్ధంగా, ఇటు రాజకీయంగా పైచేయి సాధించాలనేది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. వాస్తవానికి ఇదే అంశంపై రాష్ట్ర మంత్రివర్గం చేసిన ఆర్డినెన్సును గవర్నర్ ద్వారా రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. ఆ ఆర్డినెన్సు రాష్ట్రపతికి వెళ్లి దాదాపు రెండు నెలలవుతున్నా ఇంకా అది పెండింగ్‌లోనే ఉంది. ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలు సానుకూలంగా ఉంటే ఆర్డినెన్సులో స్వల్ప మార్పుతో అసెంబ్లీలో బిల్లు పెట్టి మరోమారు గవర్నర్‌కు పంపడం ద్వారా ఒత్తిడి పెంచాలనే వ్యూహంతో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం జరిగే రాష్ట్ర మంత్రివర్గ భేటీలో అసెంబ్లీలో బిల్లు పెట్టడంపై తీర్మానం చేసే అవకాశం ఉంది. కోర్టుల ముందుకు 'ఏకాభిప్రాయం'!ఈ బిల్లుపై ప్రధాన రాజకీయ పక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐల అభిప్రాయాలు తీసుకోవడం ద్వారా రిజర్వేషన్ల పరిమితి విషయంలో రాజకీయ ఏకాభిప్రాయం ఉందనే వాదనను కోర్టుల ముందు ఉంచవచ్చనేది కూడా ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. మరోవైపు ఈ బిల్లు విషయంలో బీజేపీ వినిపించే అభిప్రాయాన్ని బట్టి ఆ పార్టీని ఇరుకున



పెట్టాలని, తాము చేస్తున్న పోరాటాన్ని మరోమారు బీసీలకు వివరించేందుకు ఈ సమావేశాలను వేదికగా ఉపయోగించుకోవాలనే రాజకీయ ఎత్తుగడతో ప్రభుత్వం ముందుకెళుతోందని అంటున్నారు. ఈ బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదిస్తే, దీని ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు కూడా విడుదల చేయనుందని సమాచారం.

# అక్రమ నిర్మాణాలపై...కలెక్టర్ కు ఫిర్యాదు చేశాం

కాల్వల పునరుద్ధరణపై
ఇరిగేషన్ శాఖ దృష్టి పెట్టాలి
అక్రమ వెంచర్లకు కబ్జాలపై కాంగ్రెస్ కు సంబంధం లేదు
దమ్ముంటే ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల ద్వారా ఫిర్యాదు చేయించండి
నర్సారెడ్డి ని వివాదాల్లోకి లాగితే చట్టపరమైన చర్యలు
మీడియా మిత్రులు వాస్తవాలు తెలుసుకొని వార్తలు పెట్టాలి
గజ్వేల్ అభివృద్ధికి కాంగ్రెస్ సంపూర్ణ సహకారం అందిస్తుంది
- కాంగ్రెస్ నాయకుల స్పష్టీకరణం



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** వర్షాలతో గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని తూప్రాన్ రోడ్డు, ప్రజ్ఞాపూర్ రోడ్డు ముంపుకు గురి కాగా, తగు చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు తమ నాయకుడు నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశామని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాజీ కౌన్సిలర్ నక్క రేగొండ గౌడ్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివులు మాట్లాడారు. ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాల్వల ధ్వంసం అక్రమ నిర్మాణాల్లో కాంగ్రెస్ పార్టీకి గాని, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి గాని ఎలాంటి సంబంధం ఏంటని ప్రశ్నిస్తున్నాం. అక్రమాలకు పాల్పడ నాయకులను వదిలిపెట్టి కొందరు పనిగట్టుకొని మీడియాను అడ్డం పెట్టుకుంటూ నర్సారెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నట్లు ఆరోపించారు. నిజంగా మీకు దమ్ముంటే ప్రతాపరెడ్డి చేసిన అక్రమల పై ప్రశ్నించాలి. మీడియా మిత్రులు సైతం వాస్తవాలు తెలుసుకొని వార్తలు పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ప్రజ్ఞాపూర్ ఊర చెరువు సర్వే నంబర్ 437, తూప్రాన్ రోడ్డులోని 597 సర్వే నంబర్లలో అక్రమ నిర్మాణాల తొలగింపుపై ఇరిగేషన్, మున్సిపల్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. అయితే ఈ అంశాలపై తగు చర్యలు నిమిత్తం సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తెస్తామని, లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తామని అన్నారు. గజ్వేల్ జల దిగ్బంధానికి కారణంగా నిలుస్తున్న పెద్దలు ఎంతటి వారైనా ఉపేక్షించొద్దని సూచించారు. అధికారులు చేపట్టే చర్యలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని, వెంటనే సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. గజ్వేల్ పరిధిలో నర్సారెడ్డికి ఒక ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తులు, స్థలాలు లేవని, ఒకవేళ ఉన్నట్టుగా నిరూపిస్తే వారికి బహుమతిగా ఇస్తామని స్పష్టం చేశారు. గజ్వేల్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లు లేరు. బిజెపి నాయకులకు ఎంపీ ఎమ్మెల్సీ ప్రజాప్రతినిధులుగా ఉండి. కేంద్రంలో 12 సంవత్సరాలుగా అధికారంలో ఉండి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం ఒకటే పనిగా పెట్టుకోవడం జరిగింది వీళ్ళ పరిస్థితి చూస్తుంటే కొత్త బిచ్చగాళ్ల లెక ప్రవర్తిస్తున్నారు. ముఖ్యంగా కబ్జాదారులంతా బిజెపి టీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు ఈ విషయంలో బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బిజెపి నుంచి ఎంపీ రఘునందన్ రావు గారిని ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారిని తీసుకొని వస్తే మా నాయకుడు నర్సారెడ్డి గారు కూడా వస్తారు అందరం కలిసి కాలువలకు అడ్డం గా ఉన్న అక్రమ కట్టడాలను తొలగింపుకు ప్రభుత్వం ఉన్నతాధికారులను కలిసి అక్కమార్కులపై ఫిర్యాదు చేసి న్యాయపోరాటం చేద్దా అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు మండల బాధ్యుడు సుఖేందర్ రెడ్డి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి వహీద్ యాదగిరి కొండ పోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్ పిఏసిఎస్ డైరెక్టర్ బాల్ రెడ్డి నాయకులు గుంటుకు శ్రీను గాడిపల్లి శ్రీను కొండల్ రెడ్డి ఉడెం శ్రీనివాస్ రెడ్డి జహంగీర్ ప్రేమ్ కప్ప భాస్కర్సమీర్ అఫ్రోజ్ కొడకల్లా బాలు అందిపూర్ బాలు సబ్బని నరేష్ , ప్రేజ్ఞాపూర్ నాగరాజ్ఞ దితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీ ప్రాంతం అయినా పినపాక నియోజవర్గంలో యూరియా కొరత తీవ్రం యూరియా కొరతపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి తక్షణమే స్టాక్ అందుబాటులోకి తేవాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షుడు సోలం హరి శంకర్



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడు సోలం హరి శంకర్ రైతుల సమస్యలపై స్పందించారు. ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో యూరియా కొరత కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పంటలు సరిగ్గా పెరగడానికి అవసరమైన యూరియా ఎరువు లభించక రైతులు రోజు రోజుకీ తీవ్ర నిరాశకు గురవుతున్నారు.
వ్యవసాయ సొసైటీలు ప్రైవేటు ఎరువుల దుకాణాలు చుట్టూ రైతులు తిరుగుతూ తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నా సమస్యపై అధికార యంత్రాంగం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. పంటల కీలక దశలో ఎరువులు అందకపోవడం వల్ల దిగుబడిలో భారీగా నష్టాలు ఎదురవుతాయని ఆయన హెచ్చరించారు. ఇది కేవలం ఒక నియోజకవర్గ సమస్య కాదని, తెలంగాణ రాష్ట్రం మొత్తం ఎదుర్కొంటున్న యదార్ధ పరిస్థితి అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం "యూరియా కొరత లేదు" అనే ప్రకటనలు చేయడం రైతులను తక్కువగా అంచనా వేసినట్లు భావించాల్సి వస్తోంది. రైతులు అనేక అవస్థలు పడుతుంటే ప్రభుత్వాలు ప్రశాంతంగా ఉండటం శోచనీయమని ఆయన విమర్శించారు. ఇది రైతుల జీవనాధారాన్ని కల్లోలపరిచే అంశమని, తక్షణమే ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. మూడు ప్రధాన డిమాండ్లు ఇలా ఉన్నాయి: 1)యూరియా కొరతపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి తక్షణమే స్టాక్ అందుబాటులోకి తేవాలి. 2)రైతులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా వ్యవసాయ సొసైటీలు, ప్రైవేటు దుకాణాల ద్వారా సమంజసమైన ధరలకు ఎరువులు పంపిణీ చేయాలి. 3)యూరియా సరఫరాలో ఉన్న లోపాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. రైతుల సంక్షేమం కోసం పని చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ఇలానే నిర్లక్ష్యం చేస్తే, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మరింత తీవ్రమైన ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు. రైతులకు సరిపడే యూరియా అందించడంతోపాటు, వారి పంటల భద్రతకు అవసరమైన అన్ని వనరులు సమకూర్చేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వాగుబోయిన శ్రీను మణుగూరు డివిజన్ నాయకుడు సొలం వెంకట రమణ మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి మడి రమేశ్, ఉప అధ్యక్షులు కంగాల ప్రవీణ్, గొగ్గల కోటేశ్, మడకం ప్రసాద్, గనిబొయిన రాము, సుతారి సురేష్, మాడకం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్బుజా కాయ మీద గణపతి చిత్రం వేసిన రామకోటి రామరాజు

వినాయక నవరాత్రుళ్ళో అపురూపం చిత్రం ఆవిష్కరణ
అద్భుత కళకు భక్తుల అభినందనల వెల్లువ



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** వినాయక నవరాత్రోత్సాల్లో కళను ఉపయోగించి ఎన్నో విధాలుగా ఎన్నో రకాల చిత్రాను చిత్రించి భక్తిని చాటుకుంటున్నారు. అదే విధంగా శనివారం నాడు ఓ భక్తుడు కర్బుజా కాయ మీద అద్భుతంగా గణపతి చిత్రాన్ని అపురూపంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజా నిర్వహించి తన అపారమైన భక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవ స్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న సేవారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అనే భక్తుడు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ అన్ని విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుణ్ణి నవరాత్రులు పూజించి ముక్తిని పొందుతారన్నారు. నాలో ఉన్న ఆధ్యాత్మిక కళతో ఎన్నో రకాల భగవంతుని చిత్రాలు చిత్రించానన్నారు. భగవంతుణ్ణి స్మరించుకుంటూ కర్బుజా కాయ మీద గణపతిని చిత్రించానన్నారు. ప్రకృతిలో లభించే ప్రతి దాన్ని ఉపయోగించి వినాయకుణ్ణి తయారు చేసుకోవచ్చని నిరూపించారు రామకోటి రామరాజు అనే యువ భక్తుడు.

## మండలంలో అధిక వడ్డీలతో ఫైనాన్స్ దందా

ఏజెన్సీ ప్రాంతంలో పిండి పీడిస్తున్న వడ్డీ వ్యాపారలు




**సామాన్యుడి అస్త్రం వైరా :** మండల పరిధిలో అత్యధికంగా వడ్డీ వ్యాపారులు అధిక ధరలతో సామాన్య ప్రజలను పట్టి పీడిస్తున్నా వైనం.జోరుగా ఫైనాన్స్ దందా, సామాన్య ప్రజలకు ఆర్థికపరంగా తీసుకుంటే, అది అత్యధికంగా మూడు రెట్లు వడ్డీలు పెంచి, వాళ్ళ రక్తాన్ని తాగుతున్నారు. అసలు ఏజెన్సీ ప్రాంతంలో వడ్డీ వ్యాపారం ఎలా జరుగుతుంది. ఇది అధికారుల కుమ్మక్కై చేస్తున్నారా రాజకీయ నాయకుల సపోర్టు చూసుకోనీ హల్చల్ చేస్తున్న,అనేది హార్ట్ టాపిక్ మారింది. వడ్డీ పేరుతో చాలా మంది చనిపోతున్నారు. దీన్ని పట్టించుకునే నాధుడే లేక పాయె,1/70 యాక్ట్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో ఇది ఎలా సాధ్యం? ఇప్పటికైనా అధికారులు స్పందించి సామాన్య ప్రజలకు వడ్డీ బారులను కాపాడాలని, మరల వడ్డీ వ్యాపారం అనేది లేకుండా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. పూర్తిగా ట్రైబల్ ప్రాంతం,నిరుపేద ప్రజలు, ఎక్కడ చూసినా, అత్యధికంగా సొమ్ము, పెట్టుబడి లేక రైతులు అల్లాడుతున్న సమయంలో అత్యధిక రుసుముతో ఎక్కువ వడ్డీల ధరలతో కొన్ని వేల కోట్లకు దారితీస్తున్న. వైనం. వడ్డీలు ఇస్తూ కోట్లలో ఆస్తిని కూడబెట్టుకున్న కొంతమంది వడ్డీ వ్యాపారాస్తులు. ఇంత జరుగుతున్నా కానీ ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకుండా, అధికారులు కూడా కుమ్మక్కై , వాళ్లకు సపోర్ట్ ఇస్తున్నట్టు, ఏం జరిగినా చూసుకుంటాం అనే నినాదంతో వ్యవహరిస్తున్నట్టు మండలంలో హాట్ టాపిక్ గా మారింది.

## దొంగలు వస్తున్నారు జాగ్రత్త

మాటల్లో మభ్యపెట్టి బంగారు ఆభరణాలు మాయం
మహబూబ్ నగర్ నుండి షాద్ నగర్ వైపు రాక
ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండండి
షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్
దొంగతనానికి సంబంధించిన తాజా వీడియో విడుదల



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** దొంగలు వస్తున్నారు.. నిజమే మీరు వింటున్నది. అమాయకుల వద్ద చాకచక్యంగా బంగారు నగలు కాజేసి వాటిని క్షణాల్లో దొంగిలిస్తున్న ఒక గ్యాంగ్ మహబూబ్ నగర్ వైపు నుండి షాద్ నగర్ వైపు వస్తోంది. పాలమూరు పట్టణంలో ఇప్పటికే ఆరు తులాల వరకు బంగారు నగలు కాజేసిన ఘటన వీడియోను షాద్ నగర్ పోలీసులు మీడియాకు విడుదల చేశారు. ముఖ్యంగా అమాయకుల మెడలో ఉన్న బంగారం చూసి దొంగలు ఉన్నారు మీరు అప్రమత్తం కావాలి అంటూ వారి వద్ద ఉన్న నగలను తీసి ఒక పేపర్లో చుట్టి లోపల పెట్టుకోండి అంటూనే వాటిని చాకచక్యంగా తస్కరిస్తారని షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్ మీడియాకు వివరించారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా వీడియోకు విడుదల చేశారు. మహబూబ్ నగర్ వద్ద రెండు ఘటనలు చోటుచేసుకున్నాయని ఒకరి వద్ద 4 తులాలు మరో వ్యక్తుల వద్ద 2 తులాలు ఆభరణాలు కాజేశారని వారు కొంత తమిళ యాసలో తెలుగు మాట్లాడతారని ప్రజలకు వీరు ఎక్కడైనా తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా వారి నుండి అప్రమత్తంగా ఉండాలని సిఐ విజయ్ కుమార్ మీడియా ద్వారా ప్రజలకు సూచించారు.

## ఇల్లంతకుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ సవరణ కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రంఇల్లంతకుంట :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఇల్లంతకుంట గ్రామపంచాయతీ వార్డుల వారిగా ఓటర్ లిస్టు తయారుచేసి పబ్లికేషన్ చేయడం జరిగింది. అట్టి ఓటర్ లిస్ట్ పై మండలంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అయినది ఓటర్ లిస్టును పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధించిన గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఇవ్వవలసిందిగా తెలుపునైనది ఇట్టి సమావేశము నందు వివిధ పార్టీలో చెందిన ప్రతినిధులు పాల్గొనినారు.

# యూరియాను అందించలేని ఈ ప్రభుత్వం



**సామాన్యుడి అస్త్రం గుండాల :** రాత్రింబవళ్లు కష్టపడి రక్తం మొత్తం ధారబోసి యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతుకు యూరియా అందించలేని ఈ ప్రభుత్వాలు దేశ జీడీపీని ఎలా సాధిస్తాయో ప్రజలకు వెల్లడించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గౌని ఐలయ్య,కామ్రేడ్ అవునూరి మధు పిలుపునిచ్చారు, యూరియా రైతంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై గుండాల మండలంలో జరిగిన సదస్సు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి కామ్రేడ్ అరెం నరేష్ అధ్యక్షతన జరిగింది.వారు మాట్లాడుతూ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ మొదలైనది. కాని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని ప్రకటించి తెలంగాణ అభివృద్ధిలో ఉందని లక్షల కోట్ల జిడిపి సాధిస్తామని చెప్పినటువంటి ఈ పాలకవర్గాలు యూరియా అని అందించలేని ప్రభుత్వాలు జీడీపీ అభివృద్ధిని ఎలా సాధిస్తాయని వారి పాలకొలను ప్రశ్నించారు? 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో అన్నపూర్ణ దేశంగా రైతే రాజుగా చెప్పుకునే దేశంలో రాష్ట్రంలో యూరియా అందించలేకపోవడం సిగ్గుచేటుగా భావించాలని వారు అన్నారు. యూరియా కొరత వలన రైతులు నిద్ర హోరాలు మాని తిండి తిప్పలు బంద్ చేసి సొసైటీల దగ్గరే లైన్ లో నిలబడి అక్కడే ఉంటున్నారని అర్ధరాత్రి దాకా ఉన్న ఒక బస్తా యూరియా దొరికే పరిస్థితి లేదని వారన్నారు. ఈ సీజన్లో రైతులకు సరైన సమయంలో అందించలేని యూరియా ఇంకెప్పుడు ఈ ప్రభుత్వాలు అందిస్తాయని వారు అన్నారు.యూరియా కొరతతో ఆహార ధాన్యాలు దిగుబడి భారీగా తగ్గుతుంది .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో బజారున పడ్డ రైతన్నకి న్యాయం చేయాలని యూరియాను సబ్సిడీల ద్వారా ప్రభుత్వ నిర్మించిన అగ్రోస్ లా ద్వారా యూరియా ని అందించాలని వారు తెలిపారు. రైతులకు వేసిన పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని హామీని కల్పించాలని వ్యవసాయం చేసే రైతులని ప్రభుత్వానికి ప్రోత్సహించాలని ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణాలు ఇవ్వాలని సబ్సిడీల ద్వారా వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా గిట్టుబాటు ధరలు పెంచాలని వారన్నారు.అలాగే రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని వారు అన్నారు గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే పెన్షన్లు ఎలాంటి విధివిధానాలు లేకుండా వర్తింపజేయాలని ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని రేషన్ కార్డుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని వారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం న్యూడెమోక్రసీ నిరంతరం పోరాడుతుందని న్యూడెమోక్రసీ నిర్వహించే పోరాటాలలో పాల్గొనాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం(ఏ ఐ ఎఫ్ టి) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ సారంగపాణి, జె సీతారామయ్య, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతారాములు,పూనెం రంగయ్య,బచ్చలి సారయ్య, పర్శిక రవి, డివిజన్ నాయకులు యాసారపు వెంకన్న, ఆటికం శేఖర్,ఈసం కృష్ణ,గడ్డం లాలయ్య ,మానాల ఉపేందర్, లాలు, మల్లేష్, మల్లన్న, పెంటన్న, పూనెం నరసన్న,తాటి చంద్రమ్మ, లక్ష్మీ,కల్తీ నరసింహారావు, సుందర్ రావు, పొట్టెన్న, బుచ్చన్న, చిరంజీవి, లాజర్, ఇర్ప రాజేష్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారిపై ముఖ్యమంత్రి , సీ ఎస్ కు ఫిర్యాదు

హుజురాబాద్ టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీ అవకతవకలు.


హుజురాబాద్ పట్టణం మొదులుకొని రాష్ట్రస్థాయిలో ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం.

టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకునేంత వరకు న్యాయపోరాటం.

రిజిస్టర్ పోస్టు ద్వారా సీ ఎం, సీ ఎస్ కుఫిర్యాదు చేసిన ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్.

చర్యలు తీసుకోకపోతే అందరినీ లోకాయుక్త ముందు నిలబెడతా.

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్:** హుజురాబాద్ పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారిపై హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కి మరియు డిటి అండ్ సిపి డైరెక్టర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ సదరు అధికారిపై చర్యలు తీసుకోవడం లేదని ఇట్టి విషయమై న్యాయపోరాటం చేస్తానని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అధికారులు జేబులు నింపుకుంటున్నారని పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ విచారణ జరపకుండా చర్యలు తీసుకోకుండా అధికారులు చోద్యం చూస్తారని ఆవేదన వ్యక్తం చేశారు పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మరియు సెట్ బ్యాక్ తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఒకవేళ అనుమతులు తీసుకుంటే తూతూ మంత్రంగా కొంత స్థలానికి అనుమతులు పొంది తన ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఇట్టి నిర్మాణాలపై బాధ్యతాయుతంగా నిరంతరం పర్యవేక్షించి చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని పేదోళ్లకు ఒకరకంగా బడా బాబులకు అండగా ఉంటున్నారని మండిపడ్డారు తక్షణమే సదరు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు ఈ విషయమై స్పందించి విచారణ జరిపి సదరు టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తానని టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకునేంతవరకు వదిలే ప్రసక్తి లేదని తెలిపారు.



# వార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవు

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వార్డువైజ్ ఓటర్ లిస్ట్ ఇవ్వాలి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ఉన్నవారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓట్లు ఉండవా?

ఓటర్ లిస్ట్ సవరణకు సమయం ఇవ్వాలి

పొలిటికల్ పార్టీల సమావేశంలో షాద్ నగర్ బిఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ డిమాండ్

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు తయారు చేస్తున్న ఓటర్ లిస్టు సవరణ మరియు అభ్యంతరాల కొరకు ఫరూక్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) బన్సీలాల్ అధ్యక్షతన నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో బీఎస్పీ , కాంగ్రెస్, బిజెపి , బిఆర్ఎస్ , సిపిఎం, తెలుగుదేశం, తదితర పార్టీల ప్రతినిధులు హాజరై సమావేశంలో పాల్గొని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ లిస్ట్ సవరణ విషయంలో పలు సూచనలు చేశాయి, ఈ సందర్భంగా బిఎస్పి నేత దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వార్డువైజ్ ఓటర్ లిస్టు ఉచితంగా అందజేయాలని , వార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవని, అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసిన వయోజనులు గ్రామపంచాయతీ ఎన్నికల్లో వారి ఓట్లు గల్లంతై అసలు ఓటు ఉందా లేదా అనే అయోమయంలో ఉన్నారని తెలిపారు, ప్రజాస్వామ్యం బలోపేతానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు వినియోగించుకోవాలని , ఇప్పటికి కొంత మంది 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడంలో బిఎల్ఓ విఫలమయ్యారని తెలిపారు, వెలిజర్ల, కమ్మదనం గ్రామాలలో ఓటర్ల లిస్టులో గందరగోళం పరిస్థితి అయోమయంలో ఉందని, ఒక్క దగ్గర ఉండాల్సిన ఓట్లు వేరొక చోట ఓట్లు ఉన్నాయని, పక్కవార్డులో ఓటేసిన ఓటరు తన వార్డులో అభివృద్ధి చేయమని గెలిచిన పక్క వార్డు ప్రతినిధిని అడగగలరా అని ప్రశ్నించారు, అందుకు ఉదాహరణగా అధికారులకు సాక్ష్యంగా చూయిస్తూ వెలిజర్ల గ్రామపంచాయతీ ఎనిమిదో వార్డ్ లో ఉండాల్సిన ఓటర్లు పదో వార్డులోకి తప్పుగా లిస్ట్ అయ్యాయని , పదవ వార్డ్ ఓటర్ లిస్ట్ లో ఓటర్ సంఖ్య 2331 నుండి 2348 వరకు ఓటర్లందరూ గతంలో ఏడో వార్డుకు చెందినవారని, ప్రస్తుతం ఆరో వార్డులోకి వెళితే, ఆ ఓటర్లు పక్క వార్డులోకి వెళ్లకుండా, ఏకంగా రెండు వార్తలు దాటుకొని పదో వార్డులోకి ఎలా జంప్ అయ్యారో తెలియజేయాలని అధికారులను డిమాండ్ చేశారు, ఇలా తప్పుల తడకగా ఉన్న ఓటర్ లిస్ట్ ను పెట్టుకొని , ఎన్నికలు నిర్వహించడం అసాధ్యమన్నారు, పంచాయతి సెక్రటరీలను బిఎల్ఓ లను ఆయా గ్రామంలో ఉన్న ప్రజలకు తరఫున పనిచేస్తున్న రాజకీయ పార్టీల నేతలతో సమావేశం అయ్యుంటే ఈ ఓటర్ లిస్టు లో తప్పులు జరుగుండేవి కావని తెలిపారు, ఇప్పటికైనా ఓటర్ లిస్టును సరిచేసి, గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడానికి ఓటర్ల సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దొడల వెంకటేష్ యాదవ్, సిపిఎం పార్టీ నాయకులు శీను నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాట్లవత్ లక్ష్మణ్ నాయక్, బిఎస్పీ ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ జయంత్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ - కో ఆర్డినేటర్ గా సల్మాన్ హుస్సేన్



**సామాన్యుడి అస్త్రం గజ్వెల్ :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ - కో ఆర్డినేటర్ గా నూతనంగా నియమించబడిన వర్గల్ మండల్ తునికి ఖల్సా గ్రామానికి చెందిన సల్మాన్ హుస్సేన్ ని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నియమించింది..సల్మాన్ పై నమ్మకం ఉంచి జిల్లా కో ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కి ,నేషనల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్ కి రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వంగా లక్ష్మీకాంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేసారు.. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటా అని సల్మాన్ హుస్సేన్ సూచించారు

## ప్రపంచ స్థాయిలో సైన్సిస్టులుగా మేమేముందుంటాం

జమ్మికుంట లో జరిగిన విజ్ఞాన మేళ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు ఆనందోత్సవాలు.

పరిశీలకులు (జడ్జిలకు) అంతుచిక్కని ప్రయోగాలు.



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** జమ్మికుంట పట్టణం శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విభాగ్ స్థాయి (కరినగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల,సిద్దిపేట జిల్లాలు) గణిత, విజ్ఞానం, సాంస్కృతీ విజ్ఞాన మేళ కార్యక్రమం రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 16 పాఠశాలల నుండి సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరై మంచి మంచి ప్రయోగాలు నిర్వహిస్తూ జడ్జీల ద్వారాను మరియు వివిధ పాఠశాల విద్యార్థుల ద్వారా మెప్పు పొందారు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఎంతో సంతోషం వెలుబస్తూ మేము రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా పాల్గొని జమ్మికుంటని స్ఫూర్తిగా తీసుకుంటామని ఆనందాన్ని వెలుబుచ్చారు, ఈ రెండు రోజులైనా కార్యక్రమంలో మొదటిరోజు ఉద్ఘటనలో ముఖ్యఅతిథిగా మంతెన హేమలత పాల్గొని విద్యార్థులు ఎంతో చక్కగా సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసి వివరణ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన నిత్యజీవితంలో గణితం ఎంతగానో ఉపయోగ ఉంటుందని అలాగే చిన్ననాటి నుండే సైన్స్ పట్ల అభిలాషను పెంచుకొని సైంటిస్టులుగా ఎదగాలని తెలిపారు. నీలం వెంకటేశ్వర్లు సైంటిస్ట్ కృషి విజ్ఞాన కేంద్రం వీరు మాట్లాడుతూ మన పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మనకు మనుగడ లేదని తెలిపినారు. గవర్నమెంట్ డిగ్రీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ బొడ్డు రమేష్ మాట్లాడుతూ నైపుణ్యం ఉందని ఈ నైపుణ్యాన్ని వారన్నారు. సమాజానికి అవసరమే విధంగా పిచ్చిదాన్ని అలాగే ఈ కార్యక్రమంలో మాన్యులు ముక్కాల సీతారాములు కరీంనగర్ విభాగ్ అధ్యక్షులు, తేళ్ళ రాజమౌళి సిరి సరస్వతి దేవి కరీంనగర్ జిల్లా కార్యదర్శి, డాక్టర్ కనివేని తిరుపతి బొడ్ల శ్రీనివాస్ సరస్వతి విద్యాపీఠం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మరియు డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ రాము పాల్గొన్నారు రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో మాన్యులు మేచినేని దేవేందర్ రావు సరస్వతీ విద్యాపీఠం కరీంనగర్ విభాగ్ కార్యదర్శి సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ప్రబంధకారిని అధ్యక్ష కార్యదర్శులు శీలం శ్రీనివాస్, దాసరి రవీందర్ ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పొలసాని సుధాకర్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి.

అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం



**సామాన్యుడి అస్త్రం సిద్దిపేట్ :** శనివారం సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ శనివారం రోజున పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు. 1 శ్రీ మాస్కుల యాదగిరి రెడ్డి, ఎస్ఐ, పోలీస్ స్టేషన్ గజ్వేల్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేటలో లో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో ఈరోజు వరకు 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. 2 శ్రీ అమ్మన హన్మంతా రెడ్డి, ఏఎస్ఐ సిఎస్బి, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లా, సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో ఈరోజు వరకు 35 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. 3 శ్రీ శేరికార్ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ గజ్వేల్ పోలీస్ స్టేషన్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, వరకు పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో ఈరోజు వరకు 33 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు ఈరోజు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని తెలిపారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, హుస్నాబాద్ ఎసిపి సదానందం, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

# మలయాళ స్వామి ఆశ్రమ ఆస్తులను కాపాడండి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "బక్కని నర్సింలు" డిమాండ్**

**కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్, పోలీస్ అధికారులకు ఫిర్యాదు**

**ఆశ్రమం ఆస్తులు అమ్మకుండా నిషేధం విధించండి**

**ఇప్పటికే అమ్మిన ఆస్తులను స్వాధీనం చేసుకోండి**


**ఆశ్రమ స్వామీజీ దయానంద పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి**

**చించోడు, నందిగామ, షాద్ నగర్ తిరుమల కాలనీ ఆస్తులు ఏమయ్యాయి**

**కోట్లాది రూపాయల ఆస్తికి పేరు మార్పిడికి ఎందుకు పెట్టారు..?**

**ఆశ్రమానికి వచ్చిన విరాళాలు బ్యాంకు ఖాతాల నిధులు ఏమయ్యాయి..?**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ధర్మ కార్యక్రమాలు నడపాలి, అనాధలకు ఆసరా కావాలి, వారిని ఆదుకోవాలి ధర్మబద్ధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆశ్రమం వెలుగొందాలని ఎందరో మహానుభావులు కృషి చేస్తే ఆశ్రమ స్వామీజీ మాత్రం స్వార్థంతో ఆస్తులను తెగ నమ్ముతూ, భవిష్యత్తులో మరిన్ని ఆశ్రమ ఆస్తులను మాయం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఈ అక్రమాలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపాలని, ఇదివరకే అమ్మిన ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని, ఇకపై భవిష్యత్తులో ఆశ్రమ ఆస్తులను విక్రయించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ నిర్వాహకుడు దయానంద పై కలెక్టర్, స్థానిక ఆర్డిఓ, పోలీస్, మున్సిపల్, ఎమ్మార్వో కార్యాలయాల్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన ప్రతులను ఆయన మీడియాకు విడుదల చేశారు. అనేక ఆధారాలతో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని బక్కని తెలిపారు. విలువైన మలయాళ స్వామి ఆశ్రమ ఆస్తులను కాపాడేందుకు అధికారులు చొరవ చూపాలని దీనిపై పూర్తిస్థాయిలో కార్యక్రమాలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. మలయాళ స్వామి ఆశ్రమం కోసం దానము ఇచ్చిన భూముల విషయంలో అమ్మకాలు, కొనుగోలు చాలా నేరమని బక్కని స్పష్టం చేశారు. అమ్మిన ఆస్తులను పేరు మార్పిడి జరిగిన ఆస్తులను ఆశ్రమం పేరిట ఉన్న వాటిని మళ్ళీ వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకు లావాదేవీలు మరియు దానధర్మాల రూపంలో వచ్చిన డబ్బులు లెక్కలు తేల్చాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఫరూక్ నగర్ మండలం చించోడు గ్రామంలో 987, 988, 1038 సర్వే నెంబర్లలో గల 7 ఎకరాల 34 భూములు ఏమయ్యాయని ఆయన ఫిర్యాదులో ప్రశ్నించారు. అదేవిధంగా నందిగామ ప్రాంతంలో సర్వేనెంబర్ 1603, 1607 లలో దానం పొందిన భూములు ఎక్కడ ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలోని తిరుమల కాలనీలో 18-62 ఇంటి ఆస్తి ఏమైందని ఇందులో పేర్కొన్నారు. అలాగే సాంబశివ కాలనీలో కోట్ల రూపాయలు దానం ఇచ్చిన పలబట్ల వజ్ర లింగం 18-521 ఆశ్రమం పేరు ఉన్న కోట్ల రూపాయల భూమిని పేరు మార్పిడికి ఎందుకోసం అర్జీ పెట్టుకున్నారని నిర్వాహకుడు దయానంద తీరుపై అధికారులకు ఫిర్యాదు చేశారు. అన్ని అక్రమాలపై సంబంధిత అధికారులు



విచారణ జరపాలని ఇతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆశ్రమంలో ధర్మపరమైన కార్యక్రమాలను నడపాలని అనాధలకు ఆసరాగా అండగా నిలవాలని అనాధాలను చేరదీయాలని అనేక నిబంధనలు ఉన్నప్పటికీ వీటిని తుంగలో తొక్కి కేవలం బంధు ప్రీతితో ఆశ్రమ ఆస్తులను గోల్మాల్ చేస్తున్న వ్యవహారంపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

# ఇక్కడ నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం.**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** కొన్ని చిన్న సాకులు చూపిస్తూ కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను తరలించే కుట్రను మానుకోవాలని ప్రజాసంఘాలు గళమెత్తాయి. కొందుర్గు మండల కేంద్రంలో రోడ్డుకు అడ్డంగా బేటాయించి ఇక్కడ నుండి తరలించవద్దని నిరసన తెలిపారు. ఇప్పటికే విద్యలో చాలా వెనుకబడిపోయిందని, ఇక్కడి నుండి తమ ప్రాంతాలకు కాకుండా వేరే ప్రాంతాలకు తరలిస్తే పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పోలీసులు జోక్యం చేసుకొని నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ప్రజాసంఘాల నాయకులు, విద్యాసంస్థల పట్ల ఆసక్తి కలిగిన స్థానికులు మాట్లాడుతూ ...స్వార్థపరులు సృష్టించిన చిన్న చిన్న సమస్యలను బూచిగా చూపించి గురుకుల బాలుర పాఠశాలను తరలించే ప్రయత్నం జరుగుతోంది. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడితే వారి చదువుపై ప్రభావం పడుతుందని, బలహీన వర్గాల పిల్లలకు ఇది తీవ్ర అన్యాయం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం విద్యను అందరికీ చేరవేయడం. కానీ ఇక్కడ జరుగుతున్న ప్రయత్నాలు ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఉన్నాయి. ఉన్న సౌకర్యాలను మరింత అభివృద్ధి పరచాలి కానీ పాఠశాలను తరలించడం అనవసరమని స్పష్టం చేశారు..



ఈ నేపథ్యంలో ప్రజాసంఘాల ఐక్యత ఆధ్వర్యంలో రేపు కొందుర్గు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాఠశాలను తరలించే కుట్రను తక్షణమే విరమించుకోవాలని, లేకపోతే ప్రజలు తీవ్ర ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ మాట్లాడుతూ....గురుకుల బాలుర పాఠశాలను ఇక్కడి నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు. ఈ ప్రాంతం ముందే వెనుకబడింది. విద్యా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అధికారులే, విద్యను దూరప్రాంతాలకు తరలించడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గురుకుల బాలుర పాఠశాలను మండల కేంద్రంలోనే కొనసాగించాలంటూ ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శన్, నిరటి రాజు , శివ మణికంఠ, సంతోష్, ఫయాజ్, సంతోష్ నాయక్, రమేష్ శంకర్, గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్న పెద్దపెల్లి నియోజకవర్గం శాసనసభ్యులు విజయ రమణారావు

**సామాన్యుని అస్త్రం పెద్దపల్లి :** 18 గంటలు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల కోసమే పనిచేస్తున్న 2.55 కోట్లతో పలు అభివృద్ధి పనులు పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఓదెల మండలం ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం మరియు కొలనూరు గ్రామాల్లో శనివారం రోజున ?2.55 కోట్ల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు, స్కూల్ ప్రహరీ గోడలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు గారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ. కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలను పట్టు బొమ్మలుగా తయారు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు లాంటి హామీలను నెరవేర్చమని తెలిపారు. కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి



అందజేస్తున్నట్టు చెప్పారు. అధికారంలోని వచ్చిన వెంటనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య నగర్ సమస్యలు పరిష్కరించండి

**సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలంలోని సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలు సైడ్ డ్రైనేజీలు పూడిక తీయకపోవడంతో చెత్తాచెదారంతో కాలనీలు కంపు కొడుతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. సిపిఎం బృందం ఆధ్వర్యంలో సుందరయ్య నగర్లో ఉన్నటువంటి వీధులు తిరిగి సమస్యలు తెలుసుకోవడం జరిగింది అన్నారు. వీధిలైట్లు లేకపోవడం, కాలువలు కూడిక పూర్తిగా తీయకపోవడం, ప్రధాన సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫ్లమవుతున్నారని తక్షణమే సుందరయ్య నగర్ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్నాయకుడు కొడిశాల రాములు, నైనారపు నాగేశ్వరరావు, సాంబయ్య, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాటయోధుడు అమరజీవి సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి




**సామాన్యుడి అస్త్రం జనగామ:** సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ జనగామ సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి జయంతి ఉత్సవాల సందర్భంగా జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున పూసల భవనంలో అహల్య అధ్యక్షతన భారత రాజ్యాంగం - ఎన్నికలు బిజెపి కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ఓట్ల తొలగింపు పై సెమినారు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఎండి అబ్బాస్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు భారతదేశ రాజకీయాల్లో విద్యార్థి దశ నుండి చనిపోయేంతవరకు ఐదు దశాబ్దాల పాటు దేశానికి పార్టీకి సేవలు అందించిన మహానేత సిద్ధాంతకర్త విశ్లేషకులు మూడుసార్లు జాతీయ కార్యదర్శి తో పాటు రాజ్యసభలో కూడా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిలదీయడంతో పాటు దేశ అభివృద్ధికి అవసరమైనటువంటి అనేక సలహాలు సూచనలు ఇచ్చి దేశ అభివృద్ధిలో తన పాత్ర పోషించిన మహానేత ఏచూరి అతని మరణం వామ ఉద్యమానికి అభ్యుదయ గాములకు దేశ ప్రజలకు నష్టం అతనిఆశయాలు ముందుకు తీసుకు పోవడం కోసం సిపిఎం దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడుతుంది . భారత ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వం సామాజిక న్యాయం ఈ నాలుగు మూల స్తంభాలను బిజెపి ధ్వంసం చేస్తుందని ప్రజల స్వేచ్ఛను అరిస్తుందని అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసినటువంటిగొప్ప నాయకుడు వీటిని కాపాడడం ద్వారానేభారతప్రజాస్వామ్యం నిలబడుతుందని చెప్పడం జరిగిందన్నారు నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రతిపక్షాల మీద దాడులు చేస్తూ ఎన్నికల కమిషన్ను తన సొంత సంస్థగా మార్చుకొని అక్రమ పద్ధతిలో ఎన్నికల్లో గెలిచే పద్ధతి బిజెపి అనుసరిస్తుంది . రాబోయే కాలంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఉందని దీన్నిదేశ ప్రజలందరూ గమనించాలని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున ఎండగట్టాలని జనవరిలో బీహార్ లో జరిగే ఎన్నికల్లో అక్రమ పద్ధతుల లో గెలవడానికి ప్రయత్నం చేస్తుంది అన్నారు ఏ రాష్ట్రంలో ఎన్నికలుంటే ఆ రాష్ట్రంలో అవినీతికి పాల్పడి గెలుస్తుంది అన్నారు. నిరుద్యోగం పేదరికం అసమానతలు పెరుగుతుంటే దాన్ని పట్టించుకోకుండా ప్రజలపై భారాలుబిజెపి వేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి మాట్లాడుతూ 79 సంవత్సరాల భారత స్వతంత్ర దేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైనటువంటి పద్ధతుల్లో ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తుందన్నారు గతంలో ఓట్లేసి ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే నేడు బిజెపి పార్టీ బిజెపి వ్యతిరేక ఓట్లను ఓటర్ లిస్ట్ నుండి తొలగించి తనకు అనుకూలమైన ఓట్లు ఓటర్ లిస్టులో ఉంచుకొని ఓట్లు వేసుకొని అక్రమ పద్ధతులు అధికారం నిలబెట్టుకుంటుంది ఈ విధానాన్ని వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు సాంబరాజు యాదగిరి సింగారపు రమేష్ రాపర్తి సోమయ్య బొట్ల శేఖర్ జోగు ప్రకాష్ బెల్లంకొండ వెంకటేష్, పొత్కనూరి ఉపేందర్ కూడా నరేందర్ ఎండి అజారుద్దీన్ ఎండి షబానా మునిగల రమేష్ బిట్ల గణేష్ శ్రీనివాస్ మండల కార్యదర్శిలు గంగాపురం మహేందర్ గుండెబోయిన రాజు మాచర్ల సారయ్య ఇంటి వెంకట్ రెడ్డి సాధం రమేష్ బొడ్డు కరుణాకర్ తూటి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పట్టణ చౌరస్తా లో బీజేపీ పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటి అనీల్ అధ్యక్షతన రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది



**సామాన్యుడి అస్త్రం జనగామ:**జనగామ పట్టణ చౌరస్తా లో బీజేపీ పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటి అనీల్ అధ్యక్షతన రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ దేశ ప్రధాని అత్యున్నత హోదాలో ఉన్నటువంటి వ్యక్తి మీద వారి తల్లిమీద అనుచిత వ్యాఖ్యలతో దుషి చడం ఒక చేతకాని ఆలోచన లేని రాజకీయ అవగాహన లేని వారీగా కొనియాడారు. రాహుల్ గాంధీ వ్యక్తి గత మైన మాటలతో దూశించడం వలన రాబోయే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాకుండా ప్రజలు బుద్ధి చెప్పడం కాయం అని తెలిపారు. బీజేపీ జనగామ ప్రధాన కార్య ధర్శి పెద్దోజు జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి, కల్నాల్ బిక్షపతి, ఓబీసీ మోర్చా నాయకులు గుజ్జుల నారాయణ, బీజేపీ జిల్లా కార్యదర్శి చౌదరిపల్లి సతీష్, వాళ్ళలా వెంకటేష్ , కేశపురం రవిరాజా, బీజేవైఎం నాయకులు ఈర్ల నవీన్, ఎస్ టీ మోర్చా నాయకులు బానోతు రాంకోటి పట్టణ ఉపాధ్యక్షులు బింగి రమేష్ సురోజు హరిప్రసాద్ పట్టణ కార్యదర్శి దూసరి శివ కృష్ణ, చంద్రయ్యా సర్దార్ రాఫతర్ సింగ్, చందు మొదలగు వారు పాల్గొన్నారు

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కై






**సెప్టెంబర్ 12 న చలో ప్రజాభవన్**

**- వేతనాలు పెంచాలి గత ఒప్పందాలు అమలు చేయాలి**

**- లాభాల బోనస్ 20.000 /- చెల్లించాలి**

**- ఇఎస్ఐ అమలు క్యాటగిరైజేషన్ సెలవులతో సహా అన్ని పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి**

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల కొరకు సెప్టెంబర్ 12 వ తేదీ చలో ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ రోజున కార్పొరేట్ ఏరియా మెయిన్ వర్క్ షాప్ లో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్లో జేఏసీ సభ్యుల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. వచ్చేనెల 12 వ తారీఖున ప్రజాభవాన్ని ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన కార్మికుల సమస్యలను విజయవంతంగా మనం సాధించుకుందాం అనే తరుణంలో కలిసి వచ్చిన సంఘాలతోటి ఏర్పాటు చేసిన జేఏసీ ఆధ్వర్యంలో రేపటి నుంచి అన్ని ఏరియాలలో అన్ని అడ్డాల్లో ఈ యొక్క ప్రజాభవన్ ని ముట్టడి కార్యక్రమం విజయవంతం కొరకు గేట్ మీటింగ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జేఏసీ నాయకులు యాకూబ్ షావలి మల్లెల రామనాథం రమేష్ భాష బోయిన రవికుమార్ తోకల రామచందర్ సురేందర్ మిగతా కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొనడం జరిగింది

# యూరియా కొరత..ఆందోళన
# అసెంబ్లీ ముట్టడి.. అరెస్ట్.. ఉద్రిక్తత



**హైదరాబాద్ :** లంగాణలో యూరియా రాజకీయం మరింత రాజుకుంది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభమైన రోజునే అధికార ప్రతిపక్షాల మధ్య వాతావరణం హీటెక్కింది. తొలిరోజు అసెంబ్లీ సమావేశం ముగిసిన తర్వాత నేతలంతా వ్యవసాయ కమిషనర్ వద్దకు వెళ్లారు. అక్కడ కమిషనర్‌తో మాట్లాడారు. యూరియా కొరతతీర్చాలని వినతి పత్రం ఇచ్చారు. ఎప్పటి లోపు యూరియా కొరత తీరుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. అప్పటి వరకు కమిషన్ కార్యాలయంలోనే ఉంటామి స్పష్టం చేశారు. కమిషనర్‌కు కాసేపు సమయం ఇచ్చారు. అయినా వారి నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో కార్యాలయం ఎదుటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలంతా బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. గణపతి బప్పా మోరియా... రైతులకు కావాలి యూరియా అంటూ నినదించారు. పోలీసులు రంగప్రవేశం చేసి హరీష్‌రావు, కేటీఆర్ సహా ఇతర నేతలతో చర్చించారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. పోలీసుల మాటలను గులాబీ నేతలు లెక్క చేయలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదుల చేయడం ఆపలేదు. దీంతో వారిని అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు యత్నించారు. వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ నేతలను బలవంతంగా తరలించేందుకు పోలీసుల చేసిన ప్రయత్నం ఉద్రిక్తతకు దారి తీసింది. అయినా సరే అతికష్టమ్మీద వారిని వాహనాల్లోకి ఎక్కించి తరలించారు. వ్యవసాయ కమిషన్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ నేతలను తరలిస్తున్న టైంలో సచివాలయం వద్దకు వచ్చేసరికి వారి వాహనం ఆగిపోయింది. వెంటనే హరీష్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు వాహనాలు దిగిపోయారు. పక్కనే ఉన్న సచివాలయ ముట్టడికి వెళ్లారు. ప్రధాన కార్యదర్శిని కలిసేందుకు యత్నించారు. సచివాలయం భద్రతా సిబ్బంది వారిని లోపలికి పంపించేందుకు నిరాకరించారు. మళ్లీ అక్కడకు వచ్చిన పోలీసులు వారిని తరలించేందుకు యత్నించారు. అక్కడ కూడా కాసేపు ఉద్రిక్తత నెలకొంది. మొత్తానికి అక్కడ కూడా అతి కష్టమ్మీద నేతలను మరోసారి అదుపులోకి తీసుకొని తెలంగాణ భవన్‌కు తరలించారు. ఇలా హైడ్రామా మధ్య బీఆర్ఎస్ నేతల యూరియా ధర్నా సాగింది. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కారణమని ఆరోపిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, కేటీర్. ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోనే ఇలాంటి సమస్య వచ్చిందని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా, రైతుల సమస్యలు తప్ప అన్నింటిపై చర్చిస్తోందని ఆరోపించారు. అందుకే ఈ కాంగ్రెస్ పాలన వద్దురా అని ప్రజలు అంటున్నారని అభిప్రాయపడుతున్నారు.ఃఖీూ నేతల యూరియా ఆందోళన కార్యక్రమం కపట నాటకమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు.యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమా? లేక కేంద్ర ప్రభుత్వమా కారణమేదో తెలియదా అని ప్రశ్నించారు. రైతుల ముసుగులో ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అని అనుమానం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం చేస్తున్నారని మండిపడ్డారు. జియో పాలిటిక్స్ వల్ల ,దేశీయ ఉత్పత్తి డిమాండ్ కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు.యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వం పై ఆరోపణలు ఎందుకు చేస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మర్చిపోతే ఎలా అని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై శాపనార్థాలు ఏంటని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణ కు యూరియా పంపిణీ చేస్తున్నారన్నారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని అభిప్రాయపడ్డారు.

## బాలాపూర్‌ని దర్శించుకున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్ :** బాలాపూర్ గణ నాధుడు నీ దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆయనకు ఘన స్వాగతం పలికిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి , అందేలా శ్రీరాములు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జ్, రామచందర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వీరితో పాటు బీజేపీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు బాలాపూర్ కమిటీ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి గణ నాధుడు దర్శింప చేశారు శాలువ తో సన్మానించారు. ప్రహ్లాద్ జోషి మీడియా తో మాట్లాడుతూ సిద్ధ రామయ్య నే అన్నారు 1991లో బీజేపీ చీటింగ్ చేసి అధికారం లోకి వచ్చారు అని అనటం సమంజసం కాదు. కాంగ్రెస్ పార్టీ అప్పుడు రాలేదు , హిమాచల్ లో గెలిచాం, జార్ఖండ్ లో గెలిచాం. సనాతన ధర్మాన్ని కాపాడితే వస్తాము , కాంగ్రెస్ ప్రధాన మంత్రి తల్లి గారి గురించి చెప్పటం మేము ఖండిస్తున్నాం ఆమె తల్లి గురించి అణిచితి వ్యాఖ్యలు చేయటం సమాజసం కాదు రాహుల్ గాంధీ , సోనియా గాంధీ క్షమాపణ కోరాలి అని అన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరించినందుకు వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై సస్పెన్షన్ వేటు



**మేడ్చల్ :** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ నెల 26న అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబరేటరీ, మందుల నిల్వలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిష్టర్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు డాక్టర్ శ్వేత విధుల్లో లేకపోవడంపై కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెలవు లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాల మేరకు డీఎంహెచై ఉమా గౌరీ అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ శ్వేతను సస్పెండ్ చేశారు.

## స్టంట్ రాజకీయాలు చేస్తోన్న కాంగ్రెస్

**రంగారెడ్డి :** కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎన్నికల స్టంట్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు బీఆరెస్ నాయకుడు వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.పంటల సాగే లక్ష్యంగా కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని...తెలంగాణ ఏర్పడ్డాక 3 రెట్లు అధికంగా వరి సాగు జరిగిందని మహేష్ రెడ్డి అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగు నీరందించేలా కేసీఆర్ ప్రణాళికలు సద్దం చేసి దాదాపు నాలుగు రిజార్వాయిర్ లు పూర్తి చేశారని పేర్కొన్నారు. లక్ష్మీ దేవిపల్లి రిజార్వాయిర్ నిర్మించాల్సి ఉండగా ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం జరిగిందన్నారు. గతంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మించొద్దని కాంగ్రెస్ నాయకులు కేసులు వేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్ళైనా ఒక ప్రాజెక్టు కోసం తట్టెడు మట్టి ఎత్తలేరని ...ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలొస్తున్నాయని ప్రాజెక్టుల రాగం తీస్తున్నారని ఎద్దేవా చేశారు. రద్దు చేసిన ఉద్దండపూర్ మళ్ళీ పునరుద్దరిస్తే లక్ష్మీ దేవి పల్లి రిజర్వాయర్ కంటే ఎక్కువ లాభం జరుగుతుందన్నారు.

## జనగామ డిఎంహెచ్ఓ కి ఏఎన్ఎంల వినతి పత్రం



**సామాన్యుడి అస్త్రంజనగామ:** ఏఎన్ఎంలకు పనికి మించిన భారము అనగా ఆన్లైన్లో ఎన్సిడి ప్రోగ్రాముల్లు స్క్రీనింగ్ టెస్టతో పాటు ఆఫ్లైన్లో రిపోర్ట్ లు. ఇలా పనికి మించిన భారం వాళ్ల ఒత్తడి ఎక్కువ కావడంతో వారు ఈరోజు జనగామ డిఎంఎచ్ఓ మల్లికార్జున ను జిల్లా ఏఎన్ఎంలు కలిసి వారికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ఫీల్డ్ వర్క్ లు రిపోర్ట్ తయారు చేయడం ఇలాంటి ఎన్నో పనులు చేస్తున్న అదనంగా ఎన్సిడి ఆన్లైన్ ఆఫ్ లైనింగ్ పనులు కూడా చేయాలంటూ అధికారులు తెలపడంతో పని అధిక భారంతో మానసికంగా శారీరకంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతూ ఆరోగ్యం క్షీణించడం జరుగుతుందని ఇట్టి విషయమై ఏఎన్ఎం పట్ల దయ తలిచి ఈ ఎన్సిడి ఆన్లైన్ ఆఫ్లైన్ చేసే పని నుండి అధికారులు మినయించాలని ఈరోజు జనగామ డిఎంహెచ్ఓ కి వినతి పత్రం సమర్పించుకుంటూ పై అధికారులకు వారి బాధను తెలియపరచాలని వారిని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమం ఏఎన్ఏంలు తదితరులు పాల్గొన్నారు

## వినాయకుని నిమర్జనంలో విషాదం

**బానోత్ మోహన్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలి**

**సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్**



**సామాన్యుడి అస్త్రం గుండాల:** గుండాల గ్రామానికి చెందిన బానోతు మోహన్ (టీటీడబ్ల్యూఆర్) గుండాల గురుకులం యందు కాంట్రాక్ట్ వర్కర్ (వంట మనిషిగా)గా పనిచేస్తున్నాడు. శనివారం.(టీటీడబ్ల్యూఆర్) లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి నిమజ్జనం చేయుటకు వెళ్లి మల్లన్న వాగులో ప్రమాదవశాత్తు చనిపోయిన భానుత్ మోహన్ కుటుంబానికి 25 లక్షలు రూపాయలు ఎక్స్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం, ఈ ప్రభుత్వం ఆకుటుంబానికి చెల్లించాలని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ చేసింది, విషయం తెలుకున్న, గుండాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ రాహుఫ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కేషు నమోద్ చేసి ధర్యఫత్ చేస్తున్నారు.

## ఇల్లంతకుంట లో మహిళ దారుణ హత్య



**సామాన్యుడి ఇల్లంతకుంట:** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో మహిళా దారుణ హత్య ... సంఘటన స్థలానికి చేరుకున్న ఇల్లంతకుంట ఎస్ ఐ మరియు పోలీస్ సిబ్బంది మహిళా హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**దోమల నియంత్రణకు రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలి.**

**గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్. నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు రామగుండం నగరంలో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్ చేయాలని అన్నారు.నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో అవసరమైన చోట రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం రాజ్య లక్ష్మి కాలనీలోని హస్టల్స్ ను, ఓల్డ్ పంప్ హౌస్ రోడ్ ఏరియా లను పరిశీలించిన కలెక్టర్ వరదల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు.అనంతరం కలెక్టర్ 5 ఇంక్లైన్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఫార్మసీ, పరిశీలించి ఫీవర్ కేసులకు శాంపిల్స్ రోజు ఎన్ని సేకరిస్తున్నారని, టీబి సర్వే ఎలా జరుగుతుంది, తదితర వాటిపై ఆరా తీశారు. జ్వరంతో బాధపడే వారికి అవసరమైన సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈఈ మున్సిపల్ రామన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎజెండా కూడా చెప్పడం లేదు

**హైదరాబాద్ :** వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. బీఏసీ సమావేశం నుంచి వాకౌట్ చేసిన హరీశ్‌రావు.. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సిటీ పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటుంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు,



ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వరదల మీద మాట్లాడుదాం అంటే అది ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందాం అంటున్నారు. ఎరువులు, రైతుల మీద మాట్లాడుకుందాం అంటే తొందర ఏముంది.. మెల్లగా మాట్లాడుదాం అంటున్నారు. ప్రభుత్వం ముందుకు రాకపోవడం వల్ల బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైంది ఏముంటుంది..? వరద బాధితులు కాక ప్రధాన ఎంజెండా ఏముంటుంది..? ఎరువుల కొరత, వదరలపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రానందుకు వాకౌట్ చేశాం. కనీసం 15 రోజులు సభ నిర్వహించాలి. రేపటి ఎజెండా కూడా చెప్పడం లేదు.. రాత్రి 10కి చెప్తారట. మరి ఎప్పుడు ప్రిపేర్ కావాలి. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# జపాన్‌తో భారత్ భారీ ఒప్పందాలు


**న్యూఢిల్లీ :** ఆర్థిక సహకారాన్ని పెంచే దృక్పథంతో ప్రధాని నరేంద్ర మోదీ జపాన్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో జపాన్ ప్రధాని మోదీతో పాటే ఉండటం విశేషం. జపాన్‌కు వెళ్లిన ప్రధాన మంత్రి మోదీకి జపాన్ ప్రధాన మంత్రి ఇషిబా స్వాగతం పలికారు. తరువాత ప్రతినిధి బృందం స్థాయి చర్చలు, విందులో పాల్గొన్నారు. మరుసటి రోజు నాయకులు టోక్యో నుండి సెండాయ్‌కు షింకన్‌సెన్ బుల్లెట్ రైలులో కలిసి ప్రయాణించి, కలిసి భోజనం చేశారు. టోక్యో ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. జపాన్ ప్రధాని 2 రోజుల పాటు ప్రధాని మోదీతోనే ఉన్నారు. మరి ఈ పర్యటనలో భాగంగా జరిగిన కీలక ఒప్పందాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. రాబోయే పదేళ్లలో భారత్‌లోకి ఏఖజ 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి. ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం చేసింది. దీని ప్రధాన లక్ష్యం ఇండియా-జపాన్ జాయింట్ విజన్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్. ఇది ఆర్థిక వృద్ధి, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్యం, స్థిరత్వం, చలనశీలత, ప్రజల మధ్య మార్పిడి వంటి కీలక రంగాలను కవర్ చేసే రోడ్ మ్యాప్‌గా చెప్పవచ్చు. రక్షణ, మానవ వనరుల మార్పిడి నుండి డిజిటల్ ఆవిష్కరణ, కీలకమైన ఖనిజాలు, స్వచ్ఛమైన శక్తి, అంతరిక్ష అన్వేషణ, సాంస్కృతిక సహకారం వరకు విస్తృత శ్రేణి అవగాహన ఒప్పందాలపై సంతకం ఇరు దేశాల ప్రధానులు చేశారు. ఈ పర్యటనలో ఆసక్తికరమైన అంశం భారత్-జపాన్ సంబంధాల బలోపేతంగా చెప్పుకోవచ్చు. ప్రధాని మోదీ, ఇద్దరు మాజీ జపాన్ ప్రధానులు యోషిహిదే సుగా, ఫ్యూమియో కిషిడాను కలిశారు. అలాగే ఎంపీల బృందంతో పాటు స్పీకర్‌ను కూడా కలిశారు. భారత ముఖ్యమంత్రులకు సమానమైన 16 ప్రిఫెక్చర్ల గవర్నర్లు ప్రధాని మోదీతో సంభాషించడానికి టోక్యోను సందర్శించారు.



### ఖనిజాలతో ఎంతో మేలు


జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్-జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జపాన్ పెట్టుబడి పెరగడం భారతదేశ సామర్థ్యంపై విశ్వాసానికి సంకేతం. ప్రపంచాన్ని బెదిరించే తప్పు చేయకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది సందేశం. అమెరికాకు ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు భారతదేశం ఇతర దేశాలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. భారతదేశంలో ఒక దశాబ్దంలో 10 వేల బిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచడానికి రెండు వైపులా ఒక ప్రధాన రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే భారతదేశం-జపాన్ మధ్య ఖనిజ వనరులపై కీలక సహకార ఒప్పందం కుదరడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జపాన్‌లో 15వ భారతదేశం-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జపాన్ ప్రధాన మంత్రి షిగేరు ఇషిబాతో భేటీ కావడం గొప్ప మైలురాయి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, రవాణా రంగాల్లో భాగస్వామ్యం, ంఎ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, అరుదైన భూమి అంశాలు వంటి బహుళ రంగాలలో సహకరించుకోవడానికి రెండు దేశాల ప్రధాన మంత్రులు కట్టుబడి ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఖనిజ వనరుల రంగంలో జపాన్ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం-పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఓఇఎ)తో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సహకార ఒప్పందం (ఓసీఅ) కుదరడం సంతోషించదగ్గ విషయం అన్నారు కిషన్ రెడ్డి. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలలో ఇది భాగం అన్నారు. ఇది మన ఇంధన భద్రత, జాతీయ భద్రత, ఆహార భద్రతా లక్ష్యాలను సాధించడమే కాకుండా నికర సున్నా ఉద్గార లక్ష్యాలను సాధించడానికి అవసరమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారతదేశం వనరులు అధికంగా ఉన్న దేశాలలో కీలకమైన ఖనిజాల కోసం అన్వేషణ ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మైనింగ్, ప్రాసెసింగ్ రంగాల్లోఉమ్మడి పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం విధానాలు, నిబంధనలు, కీలకమైన ఖనిజ ప్రాజెక్టుల ఉమ్మడి అభివృద్ధి, మైనింగ్ వేలం, స్థిరమైన లోతైన సముద్ర మైనింగ్, ఖనిజ వెలికితీత, ప్రాసెసింగ్, కీలకమైన ఖనిజాల నిల్వ కోసం ప్రయత్నాలలో ఇతర సంబంధిత సమాచారంతో సహా ఖనిజ వనరులపై రెండు దేశాల మధ్య సమాచార మార్పిడి జరుగనుంది. అదనంగా, రెండు దేశాల మధ్య పరస్పరం లిఖితపూర్వకంగా అంగీకరించిన ఏవైనా ఇతర రకాల సహకారాన్ని కూడా అనుసరించడం జరుగుతుందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్



ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. అయితే, ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నారు. ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే. 1993 నుంచి 1998 వరకూ అజ్మేర్‌లోని కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే రూ.35వేల పింఛనుకు అర్హులు. ఈ రూల్స్ ప్రకారం.. ఆయన 2019 జులై వరకూ మాజీ శాసనసభ్యుడిగా ధన్‌ఖడ్ పెన్షన్ పొందారు. అయితే, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులవడంతో పెన్షన్ ఆగిపోయింది. 2019 నుంచి 2022 మధ్య పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 ఆగస్టులో ఉపరాష్ట్రపతిగా నియమితులయ్యారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా తన పదవీకాలం ముగియడంతో మాజీ ఎమ్మెల్యేగా తన పెన్షన్‌ను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ధన్‌ఖడ్ రాజస్థాన్ అసెంబ్లీ సచివాలయానికి కొత్తగా దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ విషయాన్ని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవనాని తాజాగా వెల్లడించారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరాఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. కాగా, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది. అంతేకాదు వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు కూడా ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ ఎమ్మెల్యేకి 20 శాతం అదనపు పింఛను అందుతుంది. 80 ఏళ్లు దాటితే అది 30 శాతంగా ఉంటుంది. ప్రస్తుతం ధన్‌ఖడ్ వయసు 74 ఏళ్లు కావడంతో ఆయనకు మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కింద రూ.42 వేల వరకు వస్తుంది.

## చైనా చేరుకున్న ప్రధాని మోదీ.. ఏడేళ్ల తర్వాత తొలిసారి



ఇంటర్నెట్ డెస్క్: ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు లో పాల్గొనేందుకు ఆయన తియాంజిన్‌కు చేరుకున్నారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. చైనాలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. జపాన్‌లో రెండు రోజుల పర్యటన అనంతరం ప్రధాని మోదీ చైనాకు చేరుకున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా నిర్వహించనున్న ఎస్‌సీవో సదస్సులో పాల్గొననున్నారు. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా ఆయా దేశాధినేతలతో సమావేశం కానున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకువచ్చేందుకు భారత్- చైనా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అంతకుముందు ఓ ఇంటర్వ్యూలో చెప్పిన విషయం తెలిసిందే. భారత ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తన జపాన్ పర్యటన కొనసాగిందని ప్రధాని మోదీ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ పర్యటన సందర్భంగా భారత్- జపాన్‌ల మధ్య దాదాపు 13 ఒప్పందాలు ఖరారయినట్లు తెలుస్తోంది. భారత్‌లో వచ్చే దశాబ్దకాలంలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ సుముఖత వ్యక్తంచేసింది. సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, టెలికాం సహా కీలకమైన ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు వంటి వ్యూహాత్మక రంగాల్లో సహకారం పెంచుకునేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి.

## అసెంబ్లీ ఒక్కరోజే

-మొదటిపేజీ తరువాయి

ఎత్తివేస్తూ సవరణలు ప్రతిపాదిస్తారు. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 (ఎ)కు సవరణల ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు మార్గం సుగమం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**పీపీటీకి బీఆర్ఎస్ పట్టు**

పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు తమకు అవకాశం ఇవ్వాలని బీఏసీ భేటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. ఈ విజ్ఞాపనను పరిశీలిస్తానని స్పీకర్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇక కాళేశ్వరం నివేదికపై అసెంబ్లీలో జరిగే చర్చలో ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ పాల్గొనే అవకాశాలు కనిపించడం లేదు. అయితే సభలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ ఇప్పటికే దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. యూరియా కొరత, వరద బీభత్సం, విష జ్వరాలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలు తదితర ప్రజా సమస్యలపై చర్చించాలని బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ శాసనసభా పక్షం నాయకుడు ఏ.మహేశ్వర్‌రెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు. ఇక శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండలి బీఏసీ సమావేశంలో భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబుతో పాటు డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ

-మొదటిపేజీ తరువాయి

పట్టుబట్టింది. అయితే, ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. దీనికి నిరసనగా బీఏసీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్ చేసింది.

ఇలా ఉండగా, ఇవాళ అసెంబ్లీ ఆవరణలో మంత్రి సీతక్క మీడియాతో చిట్ చాట్ జరిపారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై చర్చ అంటే బిఆర్ఎస్ కు భయం ఎందుకు అని ఆమె ప్రశ్నించారు. కోర్ట్ లో ఏం తేలకపోవడంతో యూరియా అంశాన్ని బిఆర్ఎస్ తెరపైకి తెచ్చిందని ఆమె విమర్శించారు. కాళేశ్వరం పై చర్చ జరగకుండా ఉండేందుకు యూరియా పేరు తో బిఆర్ఎస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కాళేశ్వరం రిపోర్ట్ అసెంబ్లీ పెట్టకుండా ఉండేందుకు బిఆర్ఎస్ శతవిధాల ప్రయత్నం చేస్తోందని మంత్రి అన్నారు.

**కాళేశ్వరం కమిషన్ నివేదికపై రేపే అసెంబ్లీలో చర్చ: మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై రేపు నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. "బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలి" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

**బీఏసీ నుంచి భారత రాష్ట్రసమితి వాకౌట్**

బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై రేపు చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేత

-మొదటిపేజీ తరువాయి

మంత్రి తెలిపారు. 2022-23 రబీ సీజన్ ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరిగాయని మంత్రి పొంగులేటి అన్నారు. విచారణ చేసి అవసరమైతే పీడీ యాక్ట్ పెడతాంమన్నారు. సెప్టెంబర్‌లో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని.. ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందన్నారు. రేపు అసెంబ్లీ బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టబోతున్నాం. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఆమోదించామని తెలిపారు. సోమవారం పంట నష్టంపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని.. భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి చెప్పారు.

"రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల భారీగా ఆస్తి నష్టం జరిగింది. దురదృష్టవశాత్తు పలువురు ప్రాణాలను కోల్పోయారు. వర్షాల వల్ల జరిగిన నష్టాల పై సోమవారం రిపోర్ట్ సిద్ధం చేస్తాం. సాయంత్రం సీఎం ఆధ్వర్యంలో సమీక్ష ఉంటుంది. గవర్నర్‌కు పంపిన బిల్లులను కలిపి రేపు అసెంబ్లీలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం. నేషనల్ హైడ్రాలజీ టెక్నాలజీకి చెందిన యంత్ర పరికరాలను కొనుగోలుకు కేబినెట్ ఆమోదించింది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 42 శాతం బీసీలకు లోకల్ బాడీలో ఇవ్వాలని క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే బిల్లు, ఆర్డినెన్సు ప్రెసిడెంట్ దగ్గరకు వెళ్ళి నాలుగు నెలలు అవుతుంది. లోకల్ బాడీలో 50 శాతం సీలింగ్ ఎత్తివేసేందుకు రేపు సభలో బిల్లు సవరణ చేస్తున్నాం. గతంలో 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దు అంటూ సవరణ బిల్లు చేశారు" అని పొన్నం పేర్కొన్నారు.

## సురవరం సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యంగెస్ట్ ఎంపీ. సురవరం సుధాకర్‌రెడ్డి గుర్తింపు, ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారు" అని సీఎం వ్యాఖ్యానించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారుఓ

## మీ కపట నాటకాలు ఆపండి..

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై చేస్తున్న ఆందోళనలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖండించారు. ఇదంతా కపట నాటకమని మండిపడ్డారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా? యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని విషయమని పదేళ్ల మీ పాలనలో మీకు తెలియదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం అంటూ ప్రశ్నించారు. జియో పాలిటిక్స్ వల్ల దేశీయ ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు అంటూ మండిపడ్డారు.



# హీరోగా లోకేశ్ కనగరాజ్ డెబ్యూ.. హీరోయిన్‌గా కూలీ భామ!

కూలీ సినిమాతో ప్రేక్షకుల్లో సూపర్ క్రేజ్ కొట్టేసింది కన్నడ భామ రచితా రామ్. ఈ చిత్రంలో రచితారామ్ నెగెటివ్ షేడ్స్ ఉన్నపాత్రలో ఇరగదీసి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. రచితారామ్ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని నటి అయినా.. ఈ భామకు టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చింది మాత్రం కూలీ సినిమానే అని చెప్పక తప్పదు. లోకేశ్ కనగరాజ్ కూలీకి ముందు.. తర్వాత అన్నట్టుగా రచితా రామ్ పాత్రను డిజైన్ చేశాడనంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పుడొక ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్న సినిమాలో రచితా రామ్‌నే హీరోయిన్‌గా తీసుకుంటున్నారట. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో లోకేశ్ కనగరాజ్ హీరోగా వినోదాన్ని అందించబోతుండగా..ఈ మూవీలో లోకేశ్ కనగరాజ్ రచితారామ్‌తో రొమాన్స్ చేయనున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్ అవుతోంది. ధనుష్‌తో కెప్టెన్ మిల్లర్, కీర్తిసురేశ్‌తో సాని కాయిధమ్ సినిమాలను డైరెక్ట్ చేశాడు అరుణ్ మథేశ్వరన్. లోకేశ్ కనగరాజ్‌తో తీయబోయే తాజా ప్రాజెక్ట్ త్వరలోనే షురూ కానుందని సమాచారం. తన డెబ్యూ సినిమా పూర్తయిన వెంటనే లోకేశ్ కనగరాజ్ కమల్ హాసన్, రజినీకాంత్ మల్టీ స్టారర్‌పై ఫోకస్ పెట్టనున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. డైరెక్టర్‌గా సూపర్ ఫాంలో ఉన్న లోకేశ్ కనగరాజ్ మరి హీరోగా ఎలాంటి బ్రేక్ అందుకుంటాడనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# 'ఘాటీ' సెన్సార్ పూర్తి.. సినిమాకు హైలైట్ ఇదేనట



అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ఘాటీ.. భారీ అంచనాలతో సెప్టెంబర్ 5న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. క్రైమ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో అనుష్క నెవర్ బిఫోర్ అనేలా దుమ్మురేపింది అంటూ రెస్పాన్స్ వచ్చింది. పూర్తి వయొలెన్స్ చిత్రంగా క్రిష్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా సినిమాను నిర్మించాయి. ఘాటీ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డ్ జారీ చేసింది. ఈ మూవీ 2గంటల 37నిమిషాల నిడివి ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఏడుకు పైగా భారీ యాక్షన్ సీన్స్ ఈ చిత్రంలో ఉన్నాయని సమాచారం. అందులో అనుష్క ఇరగదీసిందని చెప్పుకొస్తున్నారు. ఈ సినిమాకు ఇవే ప్రధాన బలం అంటూ సమాచారం. వాటిని థియేటర్స్‌లో చూసిన వారు తప్పకుండా ఎంజాయ్ చేస్తారని టాక్ వస్తుంది. గంజాయి సరఫరా చేసే పాత్రలో అనుష్క రస్టిక్ పర్ఫార్మెన్స్‌తో ఇరగదీసిందని చెప్పవచ్చు. ట్రైలర్‌లో వినిపించిన ఒక డైలాగ్ 'సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటాదో చూద్దూగానీ' సోషల్‌మీడియాలో భారీగా వైరల్ అయింది. సినిమా కూడా అంతే పవర్‌ఫుల్‌గా ఉండనుందని టాక్ వినిపిస్తోంది.

# వైభవ్ ఆయుశ్ మాత్రే.. అతడే ముందుగా టీమిండియాలోకి వస్తాడు!

భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా ఇద్దరు యువ ఆటగాళ్ల పేర్లు మారుమ్రోగిపోతున్నాయి. ఒకరు వైభవ్ సూర్యవంశీ మరొకరు ఆయుశ్ మాత్రే. ఐపీఎల్-2025 సందర్భంగా అరంగేట్రం చేసిన పద్నాలుగేళ్ల వైభవ్ సూర్యవంశీ.. రాజస్తాన్ రాయల్స్ తరఫున సత్తా చాటాడు.

చిచ్చర పిడుగు

కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. అత్యంత పిన్న వయసులో క్యాష్ రిచ్‌లీగ్‌లో శతక్కొట్టిన క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు వైభవ్. సంజూ శాంసన్ గైర్హాజరీలో రాయల్స్ ఓపెనర్‌గా రాణించాడు. మరోవైపు.. ఆయుశ్ మాత్రే చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఐపీఎల్‌లో అడుగుపెట్టి.. అద్భుత ప్రదర్శన కనబరిచాడు.

ఆయుశ్ ధనాధన్

ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆయుశ్ ఏడు ఇన్నింగ్స్‌ఆడి 240 పరుగులు సాధించాడు. ఇందులో ఓ భారీ హాఫ్ సెంచరీ (94) ఉంది. శతకం చేసే అవకాశం చేజారినా అద్భుత ప్రదర్శనతో ఆయుశ్ ఆకట్టుకున్నాడంటూ అతడిపై ప్రశంసలు కురిశాయి.

ఇంగ్లండ్ పర్యటనలో ఇరగదీసిన వైభవ్

ఇక ఐపీఎల్ తర్వాత ఈ ఇద్దరూ భారత్ అండర్-19 క్రికెట్ తరఫునా దుమ్మురేపారు. ఆయుశ్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా వైభవ్ యూత్ వన్డేల్లో విధ్వంసకర ఇన్నింగ్స్‌తో మెరిశాడు. ఇందులో ఓ ఫాస్టెస్ట్ సెంచరీ (52 బంతుల్లో) కూడా ఉండటం విశేషం.



సెంచరీతో చెలరేగిన కెప్టెన్

మరోవైపు.. ఇంగ్లండ్‌తో అనధికారిక టెస్టు సిరీస్‌లో ఆయుశ్ సెంచరీతో అలరించాడు. ఇలా ఈ ఇద్దరూ ఇంగ్లండ్ టూర్‌లోనూ సత్తా చాటి తమను తాము మరోసారి నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా వైభవ్, ఆయుశ్‌ల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

అతడే ముందుగా టీమిండియాలోకి వస్తాడు!

శుభంకర్ మిశ్రాతో మాట్లాడుతున్న క్రమంలో.. 'వైభవ్- ఆయుశ్.. ఈ ఇద్దరిలో ఎవరు ముందుగా టీమిండియాలోకి వస్తారు?' అనే ప్రశ్న రైనాకు ఎదురైంది. ఇందుకు బదులిస్తూ.. "కచ్చితంగా వైభవ్ సూర్యవంశీనే. ఏమాత్రం భయం లేకుండా.. దూకుడుగా ఆడే అతడి శైలి భిన్నంగా ఉంటుంది. తొలుత ఐపీఎల్‌లో.. తర్వాత ఇంగ్లండ్‌లో యూత్ వన్డేలో అతడు శతకాలు బాదాడు. బిహారీలు ఇలాగే ఉంటారు. బిహార్ నుంచి వచ్చేవాళ్లు అందరికంటే ఓ అడుగు ముందే ఉంటారు. నిజానికి వైభవ్ రాకమునుపు సమస్తిపూర్ అనే గ్రామం ఎవరికీ తెలియదు. కానీ ఇప్పుడు ఆ గ్రామం నుంచి వచ్చిన వైభవ్ సత్తా ఏమిటో ప్రపంచం చూస్తోంది. ఇలాంటి ప్లేయర్లు శతాబ్దానికి ఒక్కరే ఉంటారు. రిషభ్ పంత్, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్.. పదిహేడేళ్ల ఆయుశ్ మాత్రే.. ఇలా ఎవరికి వారే ప్రత్యేకం. ఆయుశ్ కూడా తొలి మ్యాచ్ నుంచే ఆకట్టుకున్నాడు" అని సురేశ్ రైనా పేర్కొన్నాడు.

# చరిత్ర సృష్టించిన జమ్మూకశ్మీర్ బౌలర్ 47 ఏళ్ల క్రితం నాటి కపిల్‌దేవ్ రికార్డు బ్రేక్

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ పేస్ బౌలర్ ఆకిబ్ నబీ దేశవాళీ క్రికెట్‌లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. నార్త్ జోన్ బౌలర్ దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అతను ఈ రికార్డును నెలకొల్పాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో 28 ఏళ్ల బౌలర్ తన పేస్‌తో అదరగొట్టాడు. ఇన్నింగ్స్ 53వ ఓవర్‌లో వరుసగా విరాట్ సింగ్, మానిషి, ముక్తార్ హుసేన్ వికెట్లను తీసుకున్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో తొలి బంతికే సూరజ్ సింధూ జైస్వాల్ వికెట్‌ను తీసుకున్నాడతను. దులీప్ ట్రోఫీ టోర్నీలో హ్యాట్రిక్ తీసిన బౌలర్లలో కపిల్ దేవ్ ఫస్ట్ ఉన్నారు. 1978లో నార్త్ జోన్ వర్సెస్ వెస్ట్ జోన్ మ్యాచ్‌లో కపిల్ హ్యాట్రిక్ తీశాడు. ఆ తర్వాత 2001లో వెస్ట్ జోన్ వర్సెస్ ఈస్ట్ జోన్ మ్యాచ్‌లో సాయి రాజ్ బహుతులే హ్యాట్రిక్ తీశాడు. తాజాగా జరుగుతున్న మ్యాచ్‌లో నబీ 10.1 ఓవర్లలో 28 రన్స్ ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. బౌలర్ నబీ 2020లో జమ్మూకశ్మీర్ తరఫున అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది క్వార్టర్స్‌లో కర్నాటకపై మూడు వికెట్లు తీసుకున్నాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు తీయలేదు. ఆ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు తీసుకున్నాడు. 18.50 యావరేజ్‌తో రెండు సార్లు అయిదేసి వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత రెండేళ్ల పాటు అతను క్రికెట్ ఆడలేదు. మళ్లీ గత సీజన్‌లో రంజీ ట్రోఫీ మ్యాచుల్లో చెలరేగాడు. 9 మ్యాచుల్లో 13 సగటుతో అతను 49 వికెట్లు తీసుకున్నాడు.



## స్పోర్ట్స్

# క్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడి.. వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పతకం ఖాయం !



న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్ లో భారత జోడికి పతకం ఖాయమైంది. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడి 21-12, 21-19 స్కోరుతో విజయం సాధించారు. మలేషియాకు చెందిన ఒలింపిక్ మెడలిస్టు జోడి ఆరన్ చియా, సోహ్ వూయి యిక్‌లపై గెలుపొందారు. సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇండియన్ జోడికి దాదాపు పతకం ఖాయమైనట్లే. పారిస్ ఒలింపిక్స్‌లో మలేషియా జోడి చేతిలో ఓడిన ఇండియన్ షట్లర్లు ఇవాళ ప్రతీకారం తీర్చుకున్నారు. కేవలం 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించారు. మ్యాచ్ గెలవడం అద్భుతంగా ఉన్నట్లు చిరాగ్ తెలిపాడు. మలేషియా ప్రత్యర్థులతో ఆడడం ఉత్సాహంగా ఉన్నట్లు చెప్పారు. చాలా సార్లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయితే ఇవాళ గెలవడం నిజంగా సంతోషంగా ఉన్నట్లు చిరాగ్ చెప్పాడు. 2022 ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మరో పతకాన్ని గెలుచుకోనున్నారు. ఏషియన్ గేమ్స్ చాంపియన్స్‌గా నిలిచిన భారత జోడి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్లో 11వ సీడ్ ప్లేయర్లు చెన్ బో యాంగ్, లియు యితో తలపడనున్నారు. సెమీస్‌లో ఆడుతున్నప్పుడు అండర్‌డాగ్స్ ఎవరూ ఉండరని చిరాగ్ అన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు క్వార్టర్స్‌లో ఓడిన విషయం తెలిసిందే.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.